# NSS Special Camp Organized at six nearby Villages

## Day 1

తేది:02.03.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ప్రారంభించారు. సోమవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ సెల్‌కు సంబంధించిన 6 యూనిట్ల ఆధ్వర్యంలో వర్శిటీ పరిసర పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులను చేపట్టనున్నారు.

ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, యూనిట్ – 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో యామగానిపల్లెలో ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.గోపాల్ ఆధ్వర్యంలో కుప్పిగానిపల్లె గ్రామంలో ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్–3, ఎన్ఎస్ఎస్ యూనిట్–4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.శ్రీప్రియ ఆధ్వర్యంలో కనమనపల్లె గ్రామంలో ప్రత్యేక క్యాంపును చేపట్టారు. యూనిట్–5 ప్రోగ్రామ్ ఆపీసర్ డా.ఎమ్.సి.కేశవమూర్తి ఆధ్వర్యంలో అగరం గ్రామంలో ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. యూనిట్–6 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.మెర్సీజ్యోతి ఆధ్వర్యంలో జ్యోగిండ్లు గ్రామంలో ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.

ఈ క్యాంపులో ఒక్కొక్క యూనిట్‌కు 50 మంది విద్యార్థులు పాల్గొని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఉంటుందని సూచించారు. దీని వలన రోగాలు రాకుండా కాపాడుకోవచ్చని వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. సంబంధిత గ్రామాల్లోని పాఠశాలలు, గుడులు, వీధులలో వెలసివున్న పిచ్చిమొక్కలను తొలగించి నిప్పటించారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రతను పాటించాలని గ్రామస్థులకు సూచించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక క్యాంపులో రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య తెలిపారు.




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - IV










గ్రామసచివాలయం




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NSS UNIT - V
Programme Officer Unit-V
Dr.M.C.Kesava Murty
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - V


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NSS UNIT - V
Programme Officer Unit-V
Dr.M.C.Kesava Murty
NSS Co-ordinator








<u>News paper Clipping</u>




జాతీయ సేవాపథక శిబిరం ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ అనురాధ, శ్రమదానం చేస్తున్న యువకులు

# యువత సమాజ సేవలో రాణించాలి

**జాతీయ సేవాపథకం శిబిరంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ**

**ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం గ్రామీణ), న్యూస్ టుడే:** విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో కూడా రాణించాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ పేర్కొన్నారు. 2న సోమవారం నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డా.చిన్నరెడ్డెయ్య, డా.వి.గోపాల్, డా.శ్రీప్రియ, డా.ఎం.సి.కేశవమూర్తి, డా.వి.మెర్సీజ్యోతి ఆధ్వర్యంలో ఆరు యూనిట్ల వాలంటీర్లు జోగిండ్లు, అగరం, కనమనపల్లె, యామగానిపల్లె, కుప్పిగానిపల్లె గ్రామాల్లో సోమవారం పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఈనెల 8వ తేదీ వరకు గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యటించి పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు అంటువ్యాధుల నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహిస్తారని జాతీయ సేవాపథకం సమన్వయకర్త చిన్న రెడ్డెయ్య తెలిపారు.

Scanned with CamScanner